REG.No.M.2185

REG-No.N45

The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

103'53 GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర కార్తిక బ॥ ౯౮ బుధవారము 19—11—30 { సంచిక ౫౨

రాముడెవరు?

మహాత్ముని సబర్మతీ యుపన్యాసము

రాముడు సృష్టికర్త. జగత్పతి మనము స్మరించు రాముడు కల్పితరాముడే. ఇతరులు కల్పించిన రాముడు కాడు.

నిర్బలులకు రాముడే బలము. ఎవరును అతనిని తెలిసికొనజాలరు అంతర్యాములగు రామకృష్ణులందు భేదమేమియు లేదు.

గాంధీమహాత్ముడు, శ్రీరామనవమీ మహోత్సవ సందర్భమున సబర్మతీ ఆశ్రమములో నొసంగిన ఉపన్యాసమున కనువాదము.

మన మే రాముని గుణగానము చేయవలని యున్నదో, ఆ రాముడు వాల్మీకియొక్క రాముడు కాడు. తులసీదాసు రామాయణములోని రాముడును కాడు. తులసీదాసు రామాయణము నా కత్యంతప్రియమగు గ్రంథము. నేను దానిని అద్వితీయ గ్రంథమని తలచెదను. మరియు నొకపర్యాయము చదువ నారంభించిన విసుగుజెందను. అయినప్పటికిని నేడు మనము తులసీదాసుయొక్క రాముని స్మరించువారముగాము. గిరిధరరాముని భజించుట లేదు. అట్టియెడ కాళిదాస భవభూతులయొక్క రాములగురించి ప్రశ్నించనేల? భవభూతి రచించిన ఉత్తర రామాయణమందు సౌందర్యమున్నది. కాని యే నినామము స్మరించిన మనము భవసాగరమును తరించగలమో, దుఃఖనమయము లో నవని నామము స్మరించవలయునో, అట్టి రాముడు దానిలో లేడు. సహించరాని వేదనతో దుఃఖించుచున్న మనుష్యులకు రామనామమును స్మరింపుడు, నేనుపదేశించుచుందును. నిద్రరాక పోయినను రామనామము జపింపుడని, బోధించుచుందును. అయితే, రాముడు (నే చెప్పురాముడు) దశరథ పుత్రుడును సీతాపతియు నగు రాముడు కాడు.

ఈ రాముడు దేహధారి రాముడే కాడు మన హృదయకమలమందు నివసించు రాముడు దేహధారుడు కాజాలడు, మన హృదయమో అంగుళము పరిమాణము గలిగినది చాలచిన్నది దానిలో వసించు రాముడు దేహధారి యెట్లు కాగలడు. అతడు ఏదో ఒక చైత్రశుద్ధ నవమినాడే జన్మించియుండడు అతడు జన్మరహితుడు, ప్రపంచము నంతటిని సృష్టించినవాడు, సృష్టికర్త జగత్పతి, కనుక మన మే రాముని స్మరింపదలచుచున్నామో, యే రాముని స్మరింపవలయునో, ఆ రాముడు మన కల్పిత రాముడే. ఇతరులు కల్పించిన రాముడు కాడు.

ఈ మాత్రము జ్ఞాపకముంచుకున్న మన మనస్సునందుదయించు అనేక శంకలిక కలుగజాలవు. వాలిని వధించిన రాముడు పూర్ణపురుషుడెట్లు కాగలడని అనేక పర్యాయములు శంకపొడముచున్నది. నాదగ్గరకుగూడ యిటువంటి ప్రశ్నలనేకముల వచ్చుచుండును. నేను మనస్సులో నవ్వుకొందును. ఎవ్వడైన మోసముతోగాని లేక బహిరంగముగాగాని సెదుర్కొని ఎన్నియైనను సంహారముగాని, లేక పదితలలుగల దేహధారియగు రావణుడుండిన వానిని చంపగల అవకాశము గలదు ఏ కాలములో నిరువది భుజములుగల రావణుడు పుట్టినను ఒక బాలుడు ఒక్క ఫిరంగిగుండు దెబ్బతో అతని యసంఖ్యాభుజములను తలలనుకొట్టివేయును. అట్టివానిని మనము అలౌకిక బాలుడుగా పరిగణించము అతె ఫిరంగిరాకనుడనియే తలచెదము. మనము రాక్షసుని పెద్దన్న వలె శక్తిని సంపాదించకోరుట లేదని నేను తలచుచున్నాను అట్టివానిని పూజించుటవలన మనకు శాంతి కలుగదు. మనము, అంతర్యామిని, అందరిలోపల నుండువాడును, బయట నుండువాడును, అందరు స్వామి యగువానిని పూజింపవలయును అతనిని గురించియే మనము "నిర్బలకే బల రామ్" నిర్బలులకు రాముడే బలమని గానముచేసితిమి ఇక్కడ "ద్రౌపది నిర్బలురా, లయిన దనువిషయ మున్నది. ఇప్పుడు ద్రౌపదికి దేహధారియగు రాముడెట్లు సహాయము చేయును? అయినప్పటికిని కవి ద్రౌపదిమానమును రాముడు కాపాడినాడని గానముచేసినాడు ఇందులోని రాముడు అందరకు సామాన్యుడే అయినను ఎవరును నాతని తెలిసికొనజాలరు. మనమా రామునినే స్మరించుచున్నాము అంతర్యాములగు రామకృష్ణులయందు భేద మేమియు లేదు

ఈపండుగనాడు సంగ్రహమును గలిగియుండుటకును, బాలురు నిర్దోషముగ ఆనందముపొందుటకును, రామాయణము చదివి జ్ఞానము సంపాదించుటకును, ఈ శ్రీరామనవమీ మహోత్సవము జరుపబడుచున్నది. దేహధారియగు మనుష్యుడు పరమేశ్వరుని మరొక విధమున త్వరగా తెలిసికొనజాలడు. మానవుని కల్పనాశక్తి చాలదూరము పోజాలదు కనుక పరమేశ్వరుడు మనుష్యరూపమున అవతరించెనని పిలచును హిందూమతములో నౌదార్యమునకు మేర లేదు కనుకనే పరమేశ్వరుడు చేప రూపముగను, పందిరూపముగను నరసింహ రూపముగను అవతరించెనని వర్ణింపబడినది. ఇట్లు మానవులు దేహాధ్యాస గలవారై ఈశ్వరుని దేహధారి రూపముగా కల్పించిరి అప్పుడప్పుడవతరించెనని కల్పించిరి ఎప్పుడు ధర్మము క్షీణించి అధర్మము ప్రబలమగునో అప్పుడు ధర్మ సంరక్షణార్థమై ఈశ్వరుడవతరించునని చెప్పబడి యున్నది. ఈ విషయముగూడ నేను పైన నుదహరించిన ప్రకారము అహద్దు (మేర) వరకే , జరుగును. లేనిచో అజన్ముడు జన్మించుటెట్లు? ఏదో ఒక చరిత్రాత్మకమగు పురుషుడు ఈశ్వరరూపముగాగాని లేక ఈశ్వరుడు చరిత్రాత్మకమగు పురుషుడుగాగాని జన్మించినాడని నమ్ముటకు కారణమేమియు లేదు మహాపురుషుల గుణగణములను జూచి మానవులు వానిని పూర్ణావతారముచియు, అంశావతారము యని నమ్మిరి. మరియు నిది జరిగి యుండియుండుగాక వాల్మీకి లేక తులసీదాసులయొక్క రాముని వేర్వేరు ఉపాసకులు తమ ఈశ్వరుడు అతడేనని నమ్మిరి. వారట్లు పూజించుటయందు అట్టి కీర్తనలు గానము చేయుటయందెట్టి దోషము లేదు కాని నేను ప్రథమమున చెప్పిన విషయము జ్ఞాపకముంచుకొన్న చాలమందికి భ్రమపడుట కేమియు కారణముండదు. ఎవరైనను మనయెదుట కుశంకలనుంచి మనలను భ్రమలో పడవేయవలయునని ప్రయత్నించిన యెడల మేము దేహధారియగు రాముని పూజించుట లేదని చెప్పుడు మేము నిరంజనుడును, నిరాకారుడునునగు రాముని (భగవంతుని) పూజించుచున్నామని చెప్పుడు. ఆభగవంతుని దగ్గరకు నగానరి చేరజాలముగాన ఎవనియందు ఈశ్వరకళ మూర్తీభవించినదని కల్పింపబడినదో వాని కీర్తనలు పాడుచున్నాము.

మనము దేహరూపమగు గోడను దాటి చూడజాలనంతవరకును సత్య, అహింసాగుణములు పూర్ణముగా మనలో ప్రకాశింపజాలవు సత్యపరిపాలనను గురించి విచారించితిమని దేహాధ్యాస వదలవలసినదే ఏలనన సత్యమును పాలించుటకు చావవలసివచ్చును అహింసావిషయమును గూడ నింతియే. దేహము అభిమానమునకు కారణమగుచున్నది. దేహముయెడల రాగమున్నవాడు అభిమానరహితుడు కాజాలడు. ఈ దేహము నాదియను భావము నా మనస్సునందున్నంతవరకు నేను పూర్ణముగా హింసనుండి తప్పించుకొనజాలను ఈశ్వర సాక్షాత్కారము నభిలషించువాడు దేహమునుదాటి వెళ్లవలయును తనదేహమును తిరస్కరింపవలసివచ్చును మృత్యువునాలింగనము చేయవలసియుండును.

ఈ రెండుగుణములు పొందినప్పుడే మనము తరింపగలుగుదుము బ్రహ్మచర్యాది వ్రతములనుష్ఠించగలము. సత్యము లేకుండవాని ననుష్ఠించుటెట్లు? "హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖమ్" సత్యముయొక్క ముఖము సువర్ణపాత్రతో కప్పబడియున్నది సత్యము పలుకుటకు సత్యము నాచరించుటకు భయమొందుటకు అనత్యరూపమగు తళతళమెరయు మూతను తొలగించినంతవరకును. సత్యదర్శనమెట్లు కాగలదు? ఎవరైన మన కపకారముచేసిన వానిని కోపించుటకు మారు ప్రేమించుట మనకు రుచించునా? మనము సంసారము అపారమైనదని పాడుచున్నాము. నన్ను చేరవలయునన్న సంసారమునుండి పరుగెత్తి రమ్మని రాముడు చెప్పుచున్నాడు అయితే శరీరమును పరుగెత్తించుటవలన సంసారమునుండి బరుగెత్తినవారము కాజాలము అసారవృత్తిని కలుగజేసికొని 24 గంటలు పనిజేయుచుండియుండగూడ మనము రాముని చేరగలము ఈవిషయమే భగవద్గీతయందు బోధింపబడినది కాబట్టియే నేను గీతను ఒక ఆధ్యాత్మిక శబ్దకోశమని తలచెదను ఆవిషయమునే తులసిదాసు మనకొక సుందరకావ్యరూపముగా నుపదేశించెను.

కాని నేను చెప్పినదే కీలకము అనగా మన కల్పితరాముడే నన్ను తరింపజేయును నిన్ను తరింపజేయడు. నీరాముడు నిన్ను తరింపజేయును నన్ను తరింప జేయడు మనమందరము తులసిదాసువలె సుందరకావ్యమును రచించజాలము. కాని జీవితములో ఈశ్వరానుభవము పొంది జీవితమునే కావ్యముగా చేయవచ్చును.

మన్షూరు పత్రికా విమర్శనము

(సురవరము ప్రతాపరెడ్డి గారు)

మన్షూరు ౧౦ దినములక్రిందనేను దక్కన్ స్టారులో తోడ్లాకు విషయమై వ్రాసిన సమాధానము అంతకుముందు వ్రాసిన హోమవీరా చరిత్ర విమర్శనమును పాఠకు లెరిగియున్నారు అందుపై మరల మన్షూరు పత్రికాధిపతి అగ్రహోదగ్రుడై జనకష్టము వచ్చినట్లు వ్రాసినారు. అట్టి విమర్శనములో నేను జవాబియ్యవలసిన అంశములే లేవు. ఏలయన వారు నేను సమర్థించిన విషయమును అనగా (౧) హోమవీరా చరిత్ర హిందువుల దూషణతో నిండినదనియు (౨) తోడ్లాకు చరిత్రకారుల అభిప్రాయములో పిచ్చిచేష్టలు చేసినవాడనియు నను విషయములకు జవాబేయియ్యలేదు అందుకు మారుగా వారి విమర్శనలో నీ విషయములు యున్నవి.

(౧) రాణా ప్రతాపు చేసినట్లు నాదికలము యుద్ధమట.

౨. నేను ఇస్లాము విజ్ఞానమును దూషించితినట.

౩ నేను చరిత్రనుండి చాలాదూరమున్నానట

౪ నాకును గాలిగూడ భాషకును సంబంధము గలదట.

౫. నేను గోలకొండ పత్రికలో జవాబిచ్చెదనన్నందులకు వారికి తెనుగు తెలియదట

౬. ఇప్పటికే హానిపట్టు, తళ్లికోట యుద్ధములు చాలియుండ మరల యీ కలము యుద్ధమేలదనట

ఇవి వారి జవాబులోని విషయములు వీనితో నింకను అనేకములగు హేళనా వాక్యములు కల్పించితములు వీనికినేనుజవాబు యిచ్చుట నా గౌరవమునకు లోటు పై విషయములు నా విమర్శనమునకు సంబంధించకుండినను సూక్ష్మముగా జవాబిచ్చెదను

౧ నాకు బిరుదిచ్చుట చాల గౌరవమని తలతును

౨. ఇస్లాము విజ్ఞానమును నేనెందును దూషించలేదు తోడ్లాకును చరిత్రకారులు పిచ్చి చేష్టలవాడనిన, వాక్యము నాధారముచేసుకొనియె వ్రాసిట్లు వాదించుచున్నట్లున్నది పిచ్చిచేష్టలు తోడ్లాకు చేసెనని నేను ముసల్మానుచరిత్రకారుల నిదర్శనములనే యిచ్చితిని నేను ఇస్లాము నాగరికతను నెచ్చట దూషించితినో ఋజువు చేయలేదు

౩. నాకు చరిత్ర తెలియదట మా మన్షూరుగారికి బాగుగా తెలిసినట్లున్నది. కాని తమవిమర్శనములలో నొక చరిత్రకారుని పేరైనను వారు పేర్కొనలేదు కాని నాదీ మున్నగు కవుల పద్యములను, కొన్ని తేదనిత్తి నన్ను దూషించినారు. ఇదియే వారి చరిత్రజ్ఞానమేమో

౪. మన్షూరు పత్రిక స్టేట్మన్ రోజులో వ్రాయుచున్నది అందుచేత "నేను స్టేట్మన్ రోజు సమకాలికుడు" అని పత్రికను వకారణముగ నంబోధించగా పత్రికాధిపతులు ఇది ఇట్లనే భావించుకొని రోజూ మాకాపుకనేననుగాలిగూడలో చేర్చినారు నేను రెసిడెన్సీ యిలాకాలో యున్నాను. గాలిగూడ భాష యెట్టిదో నాకు తెలియదు ఎప్పుడైన లీలా వినోదార్థముగా మన్షూరుగారు గాలిగూడకు వెళ్లియచ్చట నేర్చిన విచిత్రభాష యున్న దేమో తెలిసికొని వచ్చియుండిన తమ పాఠకుల వినోదార్థము తెలుపుదురుగాక!

౫. మన్షూరుకు తెనుగు రాదట కావున నేను గోలకొండ పత్రికలో జవాబు వ్రాసినవారికది "తుర్కీభాష" యగునట. కాని అప్పుడప్పుడు గోలకొండలోని వ్యాసములను మన్షూరులో తర్జుమా చేసి ముద్రించిగోలకొండను మన్షూరుగారు గౌరవించినారు మరియు నేను జవాబును దక్కన్ స్టారులో నింగ్లీషులోనే వ్రాసియుండును కాని అది నిలిచిపోయినదని వింటిని

౬. పానిపట్టు తళ్లికోట యుద్ధములలో హిందువులు ముసల్మానులచేత నోడింపబడినారని ధ్వని ఇది హోమవీరా దొరణి హిందువులను హేళనముచేయు పద్ధతి దీని వలన మత దూషణకును నేనో లేక మన్షూరో పాఠకులు గమనింతురుగాక మన్షూరు తన యాధిక్యము నీయుపమానముతో తెలుపుకొనినారు ఇది సరియైన విమర్శనా పద్ధతి కాదు నూర్లకొలది యుద్ధములందు ముసల్మానులు హిందువులచే నోడింపబడిన యంశములను చూపించగలను అది సమంజసముకాదు వ్యక్తులు వాదించుకొను సందర్భమున సంఘములను మతమును నిర్మొహమాటముగా దూషించుట ముఖ్యముగా పత్రికాధిపతులకు తగనిపని.

మొత్తముపై ఒక దిన పత్రికాధిపతి అనాలోచితముగా వ్రాయు వ్రాతలకు నాశ్చర్యము కలుగుచున్నది. ఏమియు తోచనప్పుడును వాదము బలహీనమైనప్పుడును, "కోపం కేషేణ పూరయేత్" అని తుంబూలలో నింపుట కొందరి మతము.

జాబులు

శ్రీకృష్ణ దేవరాయల భాషానిలయ ఎన్నిక

ఈ గ్రంథాలయ ఎన్నికలు త్వరలో జరుగనున్నవని తెలియుచున్నది కాన వర్తిల్లింథాలయ కార్యవర్గము దిక్రింది విధముగా ఎన్నుకొనబడిన బాగుండునని నిలయ సభ్యులకు సూచించుచున్నాను.

అధ్యక్షులు

రాజా నాయిని వేంకట రంగారావు బహదురు

ఉపాధ్యక్షులు

పింగిళి కోదండ రామారెడ్డిగారు

కేశవభక్త వామన నాయకు గారు.

కార్యదర్శి

డాక్టరు సి వి రమణయ్య గారు

సహాయ కార్యదర్శి

ఖండవల్లి లక్ష్మీ రంజనంగారు.

కార్య నిర్వాహక వర్గము

శ్రీమతి గాడేపల్లి సత్యవతిగారు

శ్రీయుత వేంకట చలం వకీలుగారు

శ్రీయుత మాడపాటి హనుమంతరావు గారు

,, చెన్నాప్రగడ రామచంద్రరావు. గారు

,, వేలూరి రంగధామ నాయుడు.గారు

,, సు ప్రతాపరెడ్డి గారు

,, ఇల్లెందల సీతారామ రావుగారు

ఇట్లు
నిలయాభిమాని

గ్రామసమాచారములు

నల్లగొండ

[స్వకీయ విలేఖరి]

ఆంధ్ర మహాసభ

నవంబరు ౧ వ తేది — దేశముఖుడగు కేశవపల్లి నరసింహారావు, కొండలరావుగార్లు ఆంధ్ర మహాసభను దేవరకొండ తాలూకాకు వ్యాపింపజేయుటకు ఉన్నవి. వెంకట్రామయ్యగారు వచ్చి అనేకులతో మాట్లాడి వెళ్లినారు.

గుడిపల్లి వర్తక సంఘము

కార్తీక బ ౫ లు వర్తకుల సమావేశము జరిగినది. సంఘస్థాపన మొదలు నేటివరకు అవగా గడచిన ౧౪ నెలల జమాఖర్చులు కార్యదర్శి అందరికి చదివి వినిపించినాడు. రు ౫౯౫—౯—౩ ఆదాయము రు ౪౯౬—౯—౩ లు ఖర్చు అయినది. ఈ రోజువరకు నిలవ రు ౫౦—౦—౦ లు ఉన్నవి. తగాదాలన్నియు పరిష్కారము చేసుకొనబడినవి. క్రొత్త ఎన్నికలు జరిగినవి.

దేవరకొండ తహసీల్దారు

ప్రస్తుతము మా తాలూకాకు యున్న తహసీలుదారు గారు లంచము పుచ్చుకొనువారు కారు. పటేలు పట్వారీలకు జమాబంది ఖర్చులు ఇవ్వవద్దని రైతులకు బోధించుచున్నారట. ఇట్టి తహసీల్దారు ఉన్నచో రైతుల కష్టములు తొలగి పోవును గదా.

విచారము-సంతోషము

కల్వకుర్తి తాలూకా తహసీలుదారుగారు తాలూకాను మిర్యాలగూడెం డివిజను ఆఫీసరుగా వచ్చిరి. వీరు రైతుల కష్టములను బాగుగా విచారించుటయు పటేలు పట్వారీల తప్పుల గనుగొని శిక్షించుచుండుటయు జరుగుచుండెడిది. ఇప్పుడు వారు నల్లగొండ తాలూకాకు మార్చబడిరి. వీరి మార్పుచే రైతులకు విచారమును క్రొత్తవారి రాకచే పటేలు పట్వారీలకు సంతోషమును గలుగుచున్నది.

నూతన తహసీల్దారు

మాల్వీ సిరాజుల్ హసేన్ సాహెబ్ తహసీల్దారు కల్వకుర్తి నల్లగొండకు మార్చబడిరి. వారు వచ్చినప్పటినుండి ౧౫ రోజులైనను గాలేదు. అప్పుడే మాకేమి దొరకుటలేదని పేష్కారులు మాకేమి మాడుచున్నదో యని పటేలు పట్వారీలును మొత్తుకొనుచున్నారు.

పాల్వంచ సంస్థానము

[స్వకీయ విలేఖరి]

కాలమానము

నవంబరు ౧౨ వ తేది — వర్షములు తక్కువగానే ఉన్నవి. ఎడపదపప చినుకులు పడుచున్నవి. మెరక పైరులు ఇప్పుడే ఆరంభమై గోదావరి ఉపద్రవముచే అప్పటప్పట నష్టపడుచున్నది. చలి విస్తరించుచున్నది. ప్రతి గ్రామములోను జ్వరబాధలు విశేషించి ఉన్నవి. వైద్య సహాయము లేక ప్రజలు పడే యిబ్బంది చెప్ప నలవిగాదు. ప్రభుత్వమువారు రోగుల విషయమై తగు శ్రద్ధ వహింపవలెను.

వర్తకము

ఈ యేడు కలప వర్తకము మంచి సాగలేదు. ఎప్పటివలెనె వెదురు పోవుచుండుటచే వర్తకులు చాల అధైర్యముతో నున్నారు. ఈ వర్తకులను సమ్మెకొనియున్న కొంత దారులు విశేషించి యిచ్చినచో బాగుండును.

మద్యపాన మార్కె

సంస్థానములో ప్రతిచోట మద్యం మార్కెట్ [illegible] యుండుటచే కలుగు మన్నవి. ఇందు కొన్ని [illegible] [illegible]

గ్రంథాలయములు

ఇటీవల మా జిల్లాలో పలుకటి గ్రంథాలయము ప్రారంభించ బడినట్లు తెలియుచున్నది. తాలూకా గ్రామ పట్టణములలో గ్రంథాలయము పెనుకటియెగాక చిర స్థాయిగా ప్రజలకు, దేశమునకు గ్రామములు తీవ్ర కృషి సల్పవలసి యున్నది. ఇంతకు పూర్వము స్థాపింపబడిన గ్రంథాలయములు చాల నిరుత్సాహకరముగను అనిశ్చయముగ నున్నవి. రెండుమూడు సంవత్సరములనుండి వారి కార్యక్రమములుగాని మరియే సమావేశములుగాని జరుగుచుండుటలేదు. గ్రంథాలయ సభ నిర్వహించు శక్తికూడ కార్యనిర్వాహకుల లేదు. ప్రజాసామాన్యమందు విద్యాభివృద్ధి చేయుటకు ఈ నూతన నిర్మాణము చాల ఉత్సాహము కలిగించుచున్నది. ముందు మైత్రి భావముతో జరుగబోవు గ్రంథాలయ సభలో దీని వివరము తెలియవలెను. ఆ సభ నియమావళి మొదలగు సర్వవిషయములను ఎల్లరు నిరీక్షించుచున్నారు.

లోకల్ ఫండు పాఠశాలలు

గత నెల రెండవ తేదినుండి మా జిల్లాలో సంస్థానము లోకల్ ఫండు శాఖవారు రుద్రకోట గ్రామములో ఒక పాఠశాల నేర్పాటుచేసి కిలిగిరి జగన్నాథ గారను నొకరిని ఉపాధ్యాయునిగా నియమించిరి. ౪౦ మంది బాలురు చేరిరి. ఉపాధ్యాయుడు తెలివితేటలు కలవారు. ఆంధ్రభాషా పరిజ్ఞానము కలదు. ఇట్టి ప్రజలయొక్క విద్యా ప్రయత్నములకు సంతోషించుచున్నాము.

ముఖ్యముగా పాఠశాలయందు విద్యాభివృద్ధి బాగుగ జరుగుచున్నట్లు గతసంవత్సర రిపోర్టువలన విశదమగుచున్నది. ఉపాధ్యాయులు ఆంధ్ర ఆంగ్ల భాషా కోవిదులు. ఉన్నతాశయులు. వీరి శక్తి సామర్థ్యములను ఈ పాఠశాలాభివృద్ధికి వినియోగించుచున్నారు. బాలురకు అక్షరజ్ఞానము గలుగునట్లు, చక్కని సరసమైన గ్రంథముల నేర్పరచి బోధించుచున్నారు. పాఠశాలలో ౫ తరగతులు గలవు. పెద్ద తరగతుల వారికి భాషాజ్ఞానము వ్యవహారిక జ్ఞానముతో పాటు స్వాస్థ్య శాస్త్రము, చరిత్ర, ఇంగ్లీషు బోధింపబడుచున్నవి. ఇంతమంచి ఈ విద్యావిధానమును పరికించిన ఆంధ్రోన్నత పాఠశాలలకేయము కొంతవరకు ఇందు సఫలీకృతము అగుచున్నది. ఇన్ని తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు బోధించుట మిగుల కష్టము. ఇది గమనించి లోకల్ ఫండు శాఖవారు ఇంకొక ఉపాధ్యాయుని నొకరిని నియమించినచో ఇందు రాజకీయభాష ఉరుదూ తానొక గిరవారగురువు విద్యార్థుల సంఖ్య హెచ్చును. చక్కగా విద్యాభివృద్ధి నొందును. సంస్థాన పాఠశాలలలో మిన్న యనిపించుకొనగలదు.

చేర్యాల

[ఒక విలేఖరి]

గ్రంథాలయము

నైజాం ౧౭ వ తేది — మా గ్రామములో ఇంతవరకు గ్రంథాలయమే కాని పఠనమందిరమే కాని లేకుండెను. కుమారి రెండు మాసములక్రిందట శాయిరెడ్డిగారు వచ్చి పదిమందిని పిలిపించి ఉపన్యాసములు నొసగుచు జరిపి గ్రంథాలయ విషయమై ప్రోత్సాహపరిచిరి. ఆరోజున రు౫౦ జమచేసి గ్రంథములు తెప్పించుటకును గ్రామమునందు తక్కువ రూపాయిలు. తీసుకొని గ్రంథాలయము నెలకొ ల్పవలె యూ గ్రామ డాక్టరుగారివద్దనుంచి వెడలి పోయిరి. ఇంతవరకు గ్రంథాలయము స్థాపించుటయేగాక ఏ విధమైన వారికి కూడ వందలేదు. తిరిగి హైదరాబాదు ఎవరైన మహాశయులు వచ్చిన యేమిజరుగునో తెలియదు.

పురపారి కుద్యము

మా గ్రామము లోకలుఫండులు ఇంతెజాం విషయము యందు యిన్నిరోజు శిక్షావిత కృతము లై శాఖాధికారులకు తెలుపబడిరి కాని యిందాపుకే లోపము లేదు. వీరు మంతమందు వెంటకపల్లెస్థితి ప్రాంతానికి తాగి గ్రామపు వచ్చురి. ఒక పాఠముమాత్రమే కోరిన భావము మంచు

సమస్తమునకు ఈ జాడ్యమో ఒక సూదకము వచ్చి నుదురుకు నెల ౧౯—౧౫ రోజుల కొవస్తము. ఇట్టి మొర్జ్యముగానికి మాములుగానే యనవచ్చును. మందులిచ్చి పోదురు గావున, ఏమియు చేయుటకు లేక వామ్యూహము అచ్చట నే దూర్రమయినది గాని వరుసగ ను శిక్షలు పోవుచేయు. దీని మందు యేదైవాగ్నికలు సంభవించుచున్నవని జనులు భీతిల్లి నవి. కాయిలు కొంతవరకు పెట్టిరి కాని యేమి తాటేదు. ఇక నైన పున్నతాధికారులు పురపాలక విషయములో శ్రద్ధ వహింపవలయును.

ఇటుగుడిపాడు

[ఒక విలేఖరి]

భూరి దానము

ఈ గ్రామము నల్లగొండ తాలూకాలో చేరినది. ఇచట నొక వెంకటేశ్వర దేవాలయము గలదు. ఈ దేవాలయమున నిరాధార నిర్మాణార్థము పెదకొండపరని వారియగు శ్రీ కట్నటి వెంకయ్య శ్రేష్ఠి గారిచే రు౧౦౧లు భూరి దానముగ నొసగబడెను.

పెదవేముల

[ఒక విలేఖరి]

రుద్రాభిషేకము

౧౯ నవంబరు ౧౯౪౦ — ఇచట కార్తీక శు ౧ నుండి నాలుగు పండుగ గారిచే రుద్రాభిషేకము, పురాణశ్రవణము గావింపబడెను. సుమారు ౧,౦౦౦ మందికి అన్నదానము చేయబడెను.

ఆకస్మాత్తు మరణములు

ఈ గ్రామ కోమటి యొకరు బహిర్భూమికి వెళ్లుచు ఆకస్మాత్తుగా క్రిందపడి మరణించెను.

ఒక సుమ్మరి బాలుడు చలి కాచుకొనుచు దగా నిప్పంటుకొని కాలి మరణించెను.

గద్వాల వార్తలు

(స్వకీయ విలేఖరి)

గాలిపున్నమ

ప్రాచీనకాలమునుండి కార్తీకమాస పౌర్ణమి దినమున బ్రాహ్మణులకు కత్తులబంటి భోజనములు నేతివిందుల మొదలు యిచ్చు ఆచారము సంస్థాన రాజుల ౪ భారము ఈ సంవత్సరము

కలరా

గద్వాలలో విశేషముగా నున్నది. ప్రతి దినము ౧౦—౧౫ వరకు చచ్చుచున్నారు. సాధారణముగా గద్వాల పట్టణములో ముప్పాతికవంతు జనులు పారిపోయినారు. ఇక మిగిలినవారు దిక్కులేనివారు, ధనవంతులు. ధనికులగ కొందరు తమ ద్రవ్యమును కాపాడుకొనుటకై యిచ్చటనే నిలిచియున్నారు. ఇట్టి సందర్భములలో గాలిపున్నమ వచ్చెను. పూర్వము ఈ పున్నమనాటికి ౨౦ వేల బ్రాహ్మణులు జతగూడియుండిరి. ఈ కాలములో ౮—౧౦ వేల వరకైన వచ్చువారు. ఇప్పుడు కొద్దినుండి యీ సందర్భమునకై ఏడేట ౨౦ వేల రూపాయిలు మంజూరీ యియ్యబడుచున్నది. కలరా యున్నందున దక్షిణ ప్రియులు వచ్చుట ప్రమాదమని పత్రికలలో సంస్థాన పండితులు ప్రకటించిరి. కాని యేమియుద్రకమో యిప్పటికన్న హెచ్చు బ్రాహ్మణులు వచ్చిరి.

కోమట్ల పాలవంతు

ఈ సందర్భమున పూర్వము జరిగిన యొక కథ జ్ఞాపకము వచ్చుచున్నది. ఒక రాజు కోమటుల పరీక్షించుటకై వెల్లవారువరకు ప్రతికోమటియు నొక చెంబెడు పాలు తెచ్చి రాజుగారి యింటిలో పెద్దపాత్రలో నొకదానిలో పోయవలెనని యాజ్ఞాపించెను. ప్రతికోమటియు, అందరు పాలు తెత్తురు. నేనొక్కని చెంబెడు నీరుపోసిన నేమి గుర్తుపట్టగలరు? అని తలచి అందరు నీళ్లు వారువరకు నీళ్లేపోసిరట.

[౯ వ పేజి చూడుడు]

గోలకొండపత్రిక
ప్రమోదూత నామ సం॥ కార్తీక బ॥ ౧౪
బుధవారము

గీతాపరీక్షలు

ఈ సంవత్సరము గీతా పరీక్షలు మార్గశీర్ష శు॥ ౮ నుండి ప్రారంభ మగునని సనాతన ధర్మ సంస్థ కార్యదర్శి గారు ప్రకటించి యున్నారు అది స్థలాంతరమున కాన నగును. హిందూ మత ధర్మమున భగవద్గీత కన్న ప్రాముఖ్యమైన గ్రంథ మింకొకటి లేదని చెప్ప వచ్చును ఏలయన ప్రతి వ్యక్తియు తన మతోద్దేశముల కనువర్తించు నట్లు దీని వ్యాఖ్యానముల ప్రకటించి యున్నారు. దూరము పోనేల? ఈ యిరువదవ శతాబ్దము లో కూడ తిలకు మహాశయుడును, గాంధీ మహాత్ముడును అరవింద యోగియును, వ్యాఖ్యానముల వ్రాసిరి ఇవి ప్రస్తుత పరిస్థితులకు సరిపోవు చున్నవి ఈ వ్యాఖ్యానముల వలన దేశమున కెంతయో మేలు కలుగ గలదు

గీతయొక్క ప్రాముఖ్యమును దృష్టి యందుంచుకొని రెండు మూడు సంవత్సరముల క్రింద జరిగిన హిందూ మహాసభయందు ప్రతి హిందువు దీనిని నిత్యము పఠించ వలయునని తీర్మానింప బడెను. లేదాను సారము గీతా పారమునకై అభిరుచి కలిగించుటకు హైదరాబాదు సనాతన ధర్మ సంస్థ వారు గీతా పరీక్షల నెలకొల్పిరి. విద్యార్థుల ప్రోత్స హించుటకు గాను ఈ సంస్థ పక్షమున ఉత్తములుగ పరిగణింప బడిన వారికి బహుమాన ము లొసగు చున్నారు ఇదియెంతయు ప్రశంసనీయ మైనది మన సనాతనధర్మ సంస్థ గీతా ప్రచారము నకై పూనుకొనుటచే అభినందింప దగి యున్నది

ఈ సంస్థ కార్యదర్శి గారు గీతా పరీక్ష లలో ఆంధ్రులు చేరుట లేదని తెలుపు చున్నారు ప్రతి విషయములో ముందంజ వేయు ఆంధ్రులీ విషయమున ఏల శ్రద్ధ కొనుట లేదో దురూహ్యము పూర్వము నుండియు వేదములు చదువుటకు ఆంధ్ర బ్రాహ్మణులే భారత దేశమున ప్రసిద్ధి కెక్కి యున్నారు సరియైన శబ్దోచ్చారణకు వీరు పన్నె కెక్కిరి. అట్లు పేరొందిన ఆంధ్రులేల ఈ గీతా పరీక్షలో చేర కూడదు? ఈ విషయమున వీరు శ్రద్ధ వహించిన తప్పక వీరు ఇతరుల కన్న మేలైన వారుగ పరిగణింప బడగలరు కావున ఈ పరీక్ష లో ఆంధ్రులు అధిక సంఖ్యాకులు చేరుటకు కోరు చున్నాము

స్థానిక వార్తలు

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయ క్రొత్తఎన్నికలు

1930 నవంబరు 22 నాడు మహాజనసభ ను సమావేశ పరుచుకుట అనుకూలముగా లేనందున 1930 నవంబరు 28 శుక్రవారము సాయం కాలము సభను సమావేశ పరచుటకు 1930 నవంబరు 15 నాడు సమావేశమయిన కార్యనిర్వాహక సభవారు తీర్మానించి యున్నారు.

వితంతూద్వాహము

ఘటికేశ్వరమునందు 16 వ నవంబరునాడు ఒకానొక రెడ్ల 19 వత్సరముల వితంతువు వివాహము జయప్రదముగా జరిగెను వరుని వయస్సు 26 హైదరాబాదునుండి శ్రీయుతులు సురవరము ప్రతాపరెడ్డి బి ఏ బి ఎల్ నారసింహారెడ్డి గిర్వాణకర్ రెడ్డిగార్లు ఈ వివాహమున పాల్గొనుటకై వెడలియుండిరి

స్వదేశీలీగ్ సభ

వివేకవర్ధనీ హోటల్ కంపౌండులో శుక్రవారము సాయంకాలము 4 15 కు బహిరంగ సభ జరుగును శ్రీయుత చౌదరి దిగంబరదాసుగారు అధ్యక్షత వహింతురు

బహిరంగ సభల గన్ఫ్టీ వార్షికసభ

పోలీసువారి అనుమతి లభించనందున పై ౧౭ వ తేదిన నీసభ జరుపబడదని మాడపాటి హనుమంతరావు పంతులుగారు తెలుపుచున్నారు

విద్యాశాఖాధ్యక్షుల ప్రకటన

విద్యాశాఖయందు పనిచేయు ఉపాధ్యాయులు రాజకీయవిషయములు చర్చించగూడదనియు, రాజకీయోద్దేశములుగల సభలకు పోగూడదనియు, అట్లు చేసిన వారిగురించి తీవ్రచర్య గైకొనబడుననియు, విద్యాశాఖాధ్యక్షులు పాఠశాలలకు ప్రకటన పంపినట్లు తెలియుచున్నది.

గీతాజయంతి

హైదరాబాదు సనాతనధర్మ సంస్థకార్యదర్శిగారిట్లు వ్రాయుచున్నారు.—

మార్గశీర్ష శు॥ ౮ (డిసెంబరు ౨౮) నుండి ఉదయము ౮ గంటలకు గౌలీగూడెము రామమందిరములో గీతాపార పరీక్ష జరుగును. పూర్తిగీత లేక మొదటి ౧౨, లేక ౬, లేక ౨ అధ్యాయములును, లేక ౧౫ వ అధ్యాయము మాత్రమే కంఠపాఠముగను, దాని అర్థమును మాతృభాషలోను, చెప్పువారిలో ప్రథమ ద్వితీయ తరగతుల లో గెలుపొందు వారలకు (వీరివరుస క్రమముగ ౨౫, ౨౦, ౧౫, ౧౫, ౧౨ నుండవలయును) బహుమానము లొసగబడును కనుక ఆంధ్ర విద్యార్థులీసారి అధికసంఖ్యాకులు చేరుదురనికోరు చున్నాను.

న్యాయవాదుల సభ

గతశనివారమునాడు మొజాంజాహీలో న్యాయవాదులసభ పండిత కేశవరావుగారి యాజమాన్యమున జరిగెను. జాగీర్దారుల శాసనము విచారించ బడినతో మొదట మాలు శాఖన్యాయవాదుల అభిప్రాయముగొని నానిని శాసనసభకు పంపవలయునని తీర్మానింపబడినది. జాగీర్దారుల కెదుపై బాగీదస్తైతులకు మురాఫా అధికారముగూర్చి ఒక యుపసంఘ మేర్పాటు చేయబడినది.

ఉస్మానియా కళాశాల వార్షికోత్సవము

శనివారమునాడు మహారాజా బహద్దరు యాజమాన్యమున ఉస్మానియా కళాశాల ౧౨ వ వార్షికోత్సవము జరిగినది. కళాశాలాధ్యక్షులు నివేదిక వినిపించిరి. అందు వారు బి ఏ ఫలితములు సంతృప్తికరముగ లేవని తెలిపిరి మహారాజాగారు గతపరీక్షలలో గెలుపొందినవారికి బహుమతులొసగిరి అనంతరము ఉపహారవిందు జరిగెను.

సొమ్ములపహరించుట

ఇసామియా బజారునందొకడొక వైశ్య బాలికపైగల రు ౨౦౦ విలువగల సొమ్ములపహరించి బాలికను గాయపరచెను. పోలీసువారు వానిపట్టుకొనుటకై ప్రయత్నించుచున్నారు

కాలమాన నివేదిక

నవంబరు ౧౫ వ తేది కంతముగువారమువ వర్షము కురియలేదు పునాసచేలు, వరిచేలు కోయుచున్నారు రబ్బీపైరులు బాగుగ నున్నవి. తెలంగాణములో వేసంగి వరిపైరు నాటుచున్నారు పశువ్యాధి హుజూరునగరము, చెన్నూరు, తాలూకాలలో గలదు గోధుమలు, బియ్యము, జొన్నలు, రూపాయికి ౫ ౹౻, ౫, ౧౬ ౹౻, విక్రయింపబడినవి

ప్లేగువ్యాధి

పై ౧౭ తేదివ మొత్తము ౧౭౫ రు వ్యాధి గ్రస్తులై ౫ గురు మరణించిరి

పురపారిశుద్ధ్య సంఘ సమావేశము

మన నగర పురపారిశుద్ధ్య సంఘ సమావేశము ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులును, ఈ సంఘాధ్యక్షులు లును నగు రాయ విశ్వేశ్వరనాథు గారి యాజమాన్యమున శనివారమునాడు జరిగెను (౭౫) విషయములలో (౨౫) మాత్రము పరిష్కరింపబడెను.

(౧) చార్మినారువద్ద అగ్ని ప్రమాదము.—ఈ విషయము గూర్చి పారిశుద్ధ్య శాఖ రిపోర్టు చదువబడెను. అందుపై అధ్యక్షులు యిందు సఫాయి శాఖ కార్యప్రశంసయే గలదనియు, అగ్నిప్రమాద విషయమున సఫాయివారి అప్రమత్తత కారణము నుండుటవలన తెలియదనియు, ఆవిషయములు గూడ నిండుండవలయునని, తెలిపిరి

ఈ విషయముపై చర్చజరిగి తుదకు ఒక యుపసంఘము మేర్పరుచుటకును, అందు పై విషయములు సూచించు తీర్మానింపబడెను —

౧ సఫాయి కమిష్నరుగారు
౨ రామచంద్రనాయకుగారు
౩ ఖలీలుల్ జమాన్ సా॥ బారిస్టరు
౪ మౌల్వీ అబ్దుదు హుసేన్ సా॥
౫ కొత్వాలుగారు

(౨) ఫుటుపాథులపై నడచు నియమము: దీని గురించి ఇక ముందునుండి ఫుటుపాథుల పైననే నడువవలయుననియు, నడకులలో నడచిన జుర్మానా లేక శిక్ష విధింప వలయు ననియు, ప్రస్తుతము కొన్ని స్థలములందు ఫుట్ పాథులపై పడిన్న మొదలగు దుకాణములు గలవు కావున, సఫాయి కమిష్నరే దుకాణముల తీసివేయించు ఏర్పాట్లు చేయవలయుననియు, అప్పటినుండి యీ శాసన మమలులోనికి తేవలయుననియు తీర్మానింపబడెను.

(సశేషము)

(సశేషము)

భారతీయ సభ్యత

డా॥ డ్యూరంట్ వాఖ్యానము

యూరోపియనుల అన్ని కళలకును భారత దేశమే జనని. భారత దేశ సభ్యత బ్రిటిషు వారి ఫిరంగులచే నాశన మొనర్చబడినది.

పన్నులధికము గ గలవు ప్రజలకు తినుటకు లేకున్నను ప్రభుత్వ మధిక ధనము వ్యయపరచి భవనములు కట్టుచున్నది

బ్రిటిషువారే భారతీయుల నిర్బలుల జేసిరి. సత్యాగ్రహము జయమొందిన పారతంత్ర్యమును, నిరంకుశత్వమును తొలగి పోవును.

డాక్టరు విల్ డ్యూరంటు గారు భారతదేశమునకు మూడు నాలుగు నెలల క్రింద వచ్చి యుండిరి. వారు స్వదేశమగు అమెరికా కరిగిన పిమ్మట భారత దేశ సభ్యత గూర్చి నొక గ్రంథమును వ్రాసి యున్నారు అందు వారిట్లు వ్రాసిరి.—

భారతీయులు కూడ ఇండో యూరోపియన్ జాతికి చెందినవారై యూరోపియన్ భాషలకు మాతృభాషయగు సంస్కృతము యొక్క పుట్టినిల్లు భారత దేశమే. మన భాషలకును, గణిత శాస్త్రమునకును మన వేదాంతమునకు, భారతదేశమే జనని ఐరోపా అమెరికా ఖండములయొక్క ప్రజాసామ్య భారత దేశమే మాత. కనుక భారత మాతయే మన కందరికిని తల్లి యన వచ్చును.

భారత దేశపు సభ్యత అయిదువేల సంవత్సరముల నాటిది. మొహెంజొదారు స్థలమున చేయబడిన పరిశోధనల వలన క్రీ. పూ. ౩౦౦౦ సంవత్సరముల నాటి నగరములును, గృహములును, పరిశ్రమలు మున్నగునవి తెలియుచున్నవి. క్రీ. పూ. ౭౦౦ సం॥ రముల క్రింద తక్షశిల [illegible] సభ్యతకు కేంద్రముగ నుండెను. చరిత్ర కారుడగు మెగస్తనీస్ భారతీయులు గ్రీకు వారివలె నాగరికులనియు వ్రాసి యున్నాడు. బౌద్ధుని కాలమునాటినుండి అక్బరు చక్రవర్తి వరకును, దక్షిణమున విజయ నగరము నందును, భారతీయ సభ్యత ఉచ్ఛస్థితి యందుండెను.

బ్రిటిష్‌వారి ఫిరంగులచే నాశన పరచబడిన భారతీయ సభ్యత ౧౦ శతాబ్దముల వరకు నిలిచి యుండెను. బౌద్ధుని మొదలుకొని గాంధీజీ వరకు ఎందరో మహా పురుషులు జనన మొందిరి. ఎమర్సన్ మున్నగు ఆంగ్లేయ కవులు భారతీయ కవుల ననుసరించిరి. ప్రపంచములో ప్రసిద్ధి చెందిన భవనములను, దేవాలయములను, నిర్మించిరి. ౧౮౦౩ సం॥ మున బ్రిటిషువారు ఆగ్రా కోట దండెత్తి వచ్చినప్పుడు ఫిరంగి గుండు తాజమహాలుకు తగిలెను. భారత దేశముపై బ్రిటిషు వారి దండయాత్ర సభ్యతయొక్క నాశనమునకు కారణ మయ్యెను. తమ లాభమునకై ఎన్నియో కళల నాశన మొనర్చిరి.

ఇప్పుడు కూడ బ్రిటిషు వారి పరిపాలనము వలన భారతీయ సభ్యత నాశన మొందు చున్నది. ఇప్పటివలె హెచ్చు పన్నులు ఏకాలమందైనను లేకుండెను. ప్రజలు దుర్భర దారిద్ర్యముచే పీడింప బడుచుండ భారతీయ శిల్పమున కవమానకరమగు భవనములు అధిక వ్యయముతో నిర్మింపబడు చున్నవి. సంవత్సరములో ఏడు మాసములు ప్రభుత్వ కేంద్ర కార్యాలయము లన్నియు [illegible] లో నుండును. లక్షలకొలది వెచ్చించి [illegible] చేయబడును. ఇందు వలన ప్రభుత్వము వారి ఋణము ౧౮౫౭ ములో ౭౦ లక్షలుండ ౧౯౩౦ ములో ౩౦ కోట్లకు హెచ్చెను.

బ్రిటిషు వారే భారతీయుల నిర్బలులుగ జేసిరి. ఇప్పుడు భారత దేశములో కల్లోల మొందిన ప్రతి బ్రిటన్ వ్యక్తి సంతోషింప వలయును ఏలయన భారత దేశ మింకను చావలేదు. స్వాతంత్ర్యశక్తి ఉత్పత్తి, యైనది భారతీయ లోకమనుష్య మాత్రుండుగ పరిగణింప బడగలడు

అమెరికా వాసులారా! మీకు ౧౭౭౬ మున స్వాతంత్ర్యము లభించకున్న మీ స్థితి యేవిధముగ నుండెడిది! ఇప్పుడు భారత దేశమును పాలించిన ఆంగ్లేయులు, అమెరికాను పాలించిన, అమెరికా సంయుక్త రాష్ట్ర, [illegible] భారత సమస్య మనకు శబ్దముల మట్టుకే సులభను, వారికి మాత్రము తీరని జీవిత సమస్యగ నున్నది కనుక అమెరికా వారు భారత సమస్య తెలుసుకొన వలయును. సత్యాగ్రహము జయ మొందిన దాని వలన ఎన్నియో మంచి ఫలితములు కలుగ గలవు పారతంత్ర్యము తొలగి పోవును

౧౯౩౦ మున ప్రదర్శన [illegible] మూడు [illegible] చెప్పబడెను విరిలో ౭ [illegible] రెండవ వారు [illegible] కాని ఇప్పుడు భారత దేశము [illegible] అక్షల [illegible] గలవు

* * * * *

అమెరికా సంయుక్త రాష్ట్రములో ప్రతి [illegible] ఒక మోటారు బండి చొప్పున [illegible] దేశములలో ప్రతి [illegible] ఒకటి చొప్పున [illegible] దేశములో ప్రతి [illegible] ఒకటియును బ్రిటనులో ప్రతి [illegible] ఒక్కొక్కటియును గలవు కాని భారత దేశములో ప్రతి [illegible] జనసంఖ్యకు ఒక్క మోటారు బండి గలదు

* * * * *

బ్రిటిషు ఇండియాలో [illegible] వేల మైళ్ల [illegible] రోడ్లు మాత్రమే గలవు

* * * * *

ప్రభుత్వమువారు పత్రికలలో ప్రకటించిన గాంధీ టోపీలు [illegible] వారి పట [illegible] చేయు చున్నారట

* * * * *

అమెరికా సంయుక్త రాష్ట్రములలోని [illegible] ములో ప్రతిశత [illegible] పంతుల స్త్రీల వద్ద కలవట

* * * * *

బొంబాయి ప్రభుత్వమువారు [illegible] పోలీసు కార్యాలయమునకు మార్చుచున్నారట

* * * * *

[illegible]

వినారా?

వివిధ ప్రకారము ప్రతిదేశమున నిరుద్యోగుల సంఖ్య యిట్లున్నది —

అమెరికా సంయుక్త రాష్ట్రములు	౫౦౦౦౦౦౦
జర్మనీ	౩౪౫౦౦౦
బ్రిటన్	౧౬౪౦౦౦
ఇటలీ	౩౫౭౦౦౦
ఆస్ట్రియా	౩౨౯౦౦౦
పోలండు	౩౯౯౦౦౦
రష్యా	౧౩౫౦౦౦
జపాను	౩౦౦౦౦

* * * * *

మౌండు బాయు (Mound Bayou) అమెరికా ఖండమున మిసిసిపీ నది యొద్దగలదు ఇది నీగ్రోల [illegible] దేశము ఇచట రెండు సంవత్సరములు [illegible] కొనసాగు [illegible] చెరసాలకు [illegible]

* * * * *

ప్రపంచములోని [illegible] దేశములలో [illegible] సైన్యములో చేర్చుకొను పద్ధతి అమలులో నున్నది

* * * * *

అమెరికా సంయుక్త రాష్ట్రముల యొక్క వాయు [illegible] రెండు లక్షల ఏబదివేల [illegible] ప్రతి నెల [illegible] ప్రతి దినము [illegible] వేల మైళ్లు వాయు విమానములు ప్రయాణము చేయును

* * * * *

గత మూడు సంవత్సరములలో ఈ [illegible] దేశమున తొమ్మిది వందల నూతన పాఠశాలలు స్థాపించ బడినవి ప్రాథమిక విద్య నిర్బంధ పరచుటగూర్చి ఆలోచించబడు చున్నది

* * * * *

డిప్యూటి పార్లమెంటు వారు [illegible] పదవి నుండి తొలగించిరి

* * * * *

రష్యా వారు అమెరికా దేశమునుండి అనేక వ్యవసాయపు పనిముట్లను తెప్పించుచున్నారు

* * * * *

౧౯౦౮ సంవత్సరమునుండి ౧౯౩౦ వరకు [illegible] దేశములో కాథోలిక్ (ప్రొటెస్టంటు) మిషనరీలు 33 మంది చంపబడిరట

* * * * *

[illegible] రాష్ట్రము యొక్క పూర్వపు [illegible] మంత్రులను సింహాసనమును [illegible] సింహాసనము [illegible] మహాత్ముని యుద్యమ ఫలితముగ [illegible] తగ్గిపోవు చున్నదనియు కాంగ్రెసు [illegible] చెప్పుట అసత్యమనియు [illegible] చేయుచున్నదనియు తెలుపుచున్నారు

* * * * *

౧౯౧౭ [illegible] సైనికులు Red Army [illegible] ప్రవేశించి జయమొందిరట

* * * * *

భారత దేశము [illegible] కాంగ్రెసు [illegible] మహమ్మద్ [illegible] వ్రాయుచున్నారు

* * * * *

బొంబాయి [illegible] రాష్ట్రమున విద్యాభివృద్ధి కలుగుట లేదట

* * * * *

అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యదర్శులగు శ్రీ ప్రకాశంగారి బందీని ప్రభుత్వమువారు [illegible] ప్రయత్నించి [illegible]

* * * * *

సెంటు [illegible] ప్రచారము చేసి యుండిరని [illegible] నగరమున చంపబడిరనియు [illegible] అయ్యరుగారి [illegible]

* * * * *

గుజరాతే ప్రాముఖ్యము వహించుచున్నది

ఎంత కాలమీ నిరంకుశత్వము కొన సాగును!

వర్తకులార! విదేశ వస్త్ర వ్యాపారము త్యజించుడు. విదేశ వస్త్రము లన్నియు కాంగ్రెసువారి కొసగుడు. దాని సైకము మీకు కాంగ్రెసు నివ్వ గలదు.

(సర్దారు పటేలు గారి ప్రబోధము(

సర్దారు వల్లభ భాయి పటేలు గారు విముక్తుల గావింప బడిన పిదప ప్రథమ పర్యాటనము నవంబరు ౧౫ వ తేదిన బొంబాయి నగరమున దిగువ యుపన్యాసము గావించిరి.—

పండిత జవాహరి లాలు గారు నన్ను కాంగ్రెసు అధ్యక్షునిగ నుండుటకు కోరిరి. ప్రస్తుత పరిస్థితులను పరించి నే నెంత కాలము స్వతంత్రుణిగా నుండెదనో చెప్ప జాలను. నా ప్రియతమ మగు గుజరాతును త్వరలో దర్శించెదను. నేను వెలుపలనున్నను, జేలు లోనున్నను గుజరాతు రైతులకు నా సందేశ మొసగి యున్నాను.

నాకు జ్వరము వచ్చినందులకు సిగ్గుగ నున్నది నేను కృషీవలుడను. కృషీవలుడు వ్యాధిగ్రస్తుడగుట సిగ్గుచేటు. నేను జేలుకు పోవుట దేశమునకు లాభప్రద మగుచో ఒక నిమిష మాత్రము వెలుపల నుండను.

ఇప్పుడు స్వాతంత్ర్య సమరమునకు నాయకుల వసరములేదు. ధనమునంపాదించుటలో గుజరాతీయులు ప్రసిద్ధి జెందియున్నారు. గౌరవము రక్షింప బడిన ధనము వెంటనే సంపాదించ వచ్చును. గుజరాతీయులు చరిత్రా నిర్మాణమునకు తోడ్పడు చుండుట సంతోషావహము

వర్తకులు అప్పుల పాలగు చున్నారని నేను విను చున్నాను. పందెములు మున్నగువానికై ధనము వెచ్చించుట కన్న ఒకడు తన ఆస్తి నంతయు దేశమునకై త్యాగ మొనర్చి దివాలా తీయుట మేలు. మన సమరము ఉత్తమమైనది నేను రైతులకు సంతోషముతో అన్ని కష్టముల భరించుటకై చెప్పితిని అధికారుల క్రూరత్వము హెచ్చిన గ్రామముల విడుచుట మేలు ఈ ప్రపంచము ప్రతివ్యక్తి విడువ వలసి యే యుండును. కాని దేశమునకై చచ్చుటలో ఘనత గలదు.

గుజరాతు దేశమును భారత దేశమునకై త్యాగము చేయుటకై చెప్పు చున్నానని నాపై యొక నింద గలదు ఇప్పటివలె ఈ రాష్ట్రము భారత దేశ పటమున లేకున్నను సరియే మనము తీయుచు క్రొత్త పటములో గుజరాతునకు గౌరవ ప్రదమైన స్థానముండ గలదు

బొంబాయి వర్తకులు విదేశ వస్త్ర వ్యాపారము విడిచి పెట్ట వలయును నాకధికార ముండిన విదేశ వస్త్రముల డిల్లీకి గొంపోయి కాల్చివేయు వాడను. ఎంత కాలమీ లార్డీ ప్రయోగములు ఉండ గలవు ఇర్విన్ ప్రభు వింత వరకు తొమ్మిది ఆర్డినెన్సుల జారీ చేసెను కాని ఇంకొక ఆర్డినెన్సు జారీ చేసిన [illegible] ప్రవక్త వలె పది నియమములు (Ten Commandments) అమలు పరచిన వాడగును. నిరంకుశత్వము చాల కాల ముండ జాలదు. వర్తకులారా! స్వరాజ్యము తప్పక స్థాపింప బడును. మీ మీ వస్తువుల నన్నియు కాంగ్రెసున కొసగుడు. మీకు ఒక్కొక్క పాయి కూడ చెల్లింప బడును. అట్టి కరారే పండిత జవాహరు లాలు గారు చేసియున్నారు మరల దానినే నేను చేయు చున్నాను.

మెజిస్ట్రేటును బెదిరించుట

బొంబాయి ప్రెసిడెన్సి నాల్గవ తరగతి మెజిస్ట్రేటగు ఐ. ఎన్. మెహతా గారికొక నోక లేఖ వచ్చినది. అందు వారిని సేవకా వృత్తిలో యుండుట హేయమనియు, కనుక జాతీయ సమరములో పాల్గొన వలయుననియు లేనిచో అపాయము కలుగుననియు, సూచింప బడినది.

సర్దారు వాగ్బంధనము

సర్దారు వల్లభభాయి పటేలు మహాదేవ దేశాయిగారు నవంబరు ౧౮ వ తేదిన అహమదాబాదు చేరిరి సర్దారు గారికి ౧౪౪ సెక్షను ప్రకారము ఉపన్యాసము లొసగకుండ మెజిస్ట్రేటు నోటీసు యిచ్చెను. వారిపుడు దీని ఉల్లంఘించ దలచ లేదు

మైసూరు ప్రభుత్వ ప్రకటన

మైసూరు సంస్థ మూడు నెలల వరకు సత్యాగ్రహోద్యమమునకు సానుభూతి జూపుటకై ఎట్టి యూరేగింపులే కాని, సభలే కాని జరుప రాదని ఆజ్ఞాపింప బడినది

జవాహరు దినము

నవంబరు ౧౪ వ తేదిన భారతదేశ మందంతటను జవాహరు దినము జరుపుటకై పండిత మోతీలాలు నెహ్రూగారు కోరియుండిరి అదే ప్రకారము ఎల్లెడల జరుప బడినది మద్రాసు నగరమున అనేక దుకాణములు మూసివేయ బడెను. ౯౧ మంది వలంటీరులు అరెస్టు చేయబడిరి రాజ

సుందరలాలు గారికి శిక్ష

సంయుక్త రాష్ట్రముల నియంతయగు పండిత సుందరలాలు గారికి రాజద్రోహ నేరముక్రింద ఒక సంవత్సర కఠిన శిక్షయు, రు ౫౦౦ జుర్మానాయు, జుర్మానా చెల్లించనిచో మరి ౬ నెలల శిక్షయు, విధింప బడినది పన్నుల నిరాకరణము గూర్చి ప్రోత్సహించి నందున ౬ నెలల శిక్షయు, ఈ రెండు శిక్షలు ఒకేసారి పొందవలయును. కాన వీరు ౧౮ నెలలు జైలునందుందురు

పోలీసు సుపరింటెండెంటు

ఆర్ డి ఓజానెగారు సికింద్రాబాదు జిల్లా పోలీసు సుపరింటెండెంటుగా నియమింప బడిరి

మురికి గృహములు

రెసిడెన్సీ బజారులలో నున్న మురికి గృహముల కూలకొట్టుటకు రెసిడెంటుగారు సమ్మతి నొసగిరి.

వివిధవార్తలు

మోతీలాలు నెహ్రూ

పండిత మోతీలాలు నెహ్రూగారు చిన్న కుమార్తెతో సహా నవంబరు ౧౫ వ తేదిన కలకత్తా చేరిరి. స్టేషనుయందు శుభాష చంద్రబోసుగారు వీరికి స్వాగత మొసగిరి.

మండిలో కూడ హర్తాలు జరిగినది నాడు బొంబాయిలో ౫౦ మంది వలంటీరులు అరెస్టు చేయ బడిరి. వీరిలో ౪౫ గురు స్త్రీ లున్నారు, అహమదాబాదులో కూడ అనేక మంది వలంటీరులు అరెస్టు చేయబడిరి.

స్వరాజ్య పత్రిక

ప్రెసు ఆర్డినెన్సు వలన ఆగిపోయిన స్వరాజ్య పత్రిక ఈనెల ౪౫ వ తేదినుండి వెడలును.

౧౪౪ సెక్షను నోటీసు

శ్రీమతి పెద్దాడ కామేశ్వరమ్మ బి. ఏ. గారికి ౧౪౪ సెక్షను నోటీసొసగుచు, మూడు నెలల వరకు సభల సమావేశమును ప్రబోధమును గావింప రాదని ఆజ్ఞ యొసగబడెను.

లార్డీ ప్రయోగము మహాత్ముని అసమ్మతి

హైదరాబాదుసింధు నందొక బహిరంగ సభలో జయరాందాసు గారు శ్రీగాంధీమహాత్మునికి లార్డీ ప్రయోగము గావింపబడు చున్నదను వార్త తెలిసిన తోడనే పండ్లను తినుట మానివేసె ననియు, మోతీలాలు నెహ్రూగారును, సర్దారు పటేలును, తమను [illegible] చెరసాల ఆవరణలో [illegible] విషయములను తెలిపిరనియు, దేశాభివృద్ధికై త్యాగ మొనరించుచున్న మహాత్మ, నెహ్రూ, సర్దారు పటేలు మున్నగువారు మార్గదర్శకులని [illegible] నెలవిచ్చిరి

[పదవ పేజి తరువాయి]

[illegible] ప్రకారము మన బ్రాహ్మణులు ప్రతిసంవత్సరము [illegible] కాలవంపిరారు [illegible] సంఖ్యగా పోయిన [illegible] దక్షిణ దొరకదు అవి [illegible] కావున సంఖ్య [illegible]

విచిత్రపు రోడ్లు

ఇటీవల పంజాబ కొలాక్టరుగారు ప్రజల [illegible] కొన్ని స్థలములలో రోడ్లు వేయించినారు. అట్టి రోడ్లు ఇప్పుడు ఇటికేల, పూడూరు అను గ్రామములలో నేస్తను నుండి యూరిలోనికి వేయించినారు. ఇటికేల రోడ్డు [illegible] [illegible] నుండునేమో దానికి [illegible] [illegible] కొని [illegible] ౧౦౦౦ [illegible] [illegible] ఈ రోడ్డున [illegible] ప్రక్కనుండి రైతుల [illegible] భూములలో [illegible] [illegible] రైతులకు [illegible] ఇ వరలోనుండిన బాట విడిచి [illegible] రైతుల భూములలో రోడ్డువేయుటయు, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రోడ్డు [illegible] [illegible] రోడ్డుకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కట్టలేక [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] ప్రార్థనీయులు [illegible] [illegible]

భగవద్గీత

సన్న్యాసము — త్యాగము

(అరవిందయోగి)

భగవద్గీతయందు చెప్పబడిన ధర్మము నిష్కామకర్మ మనదేశమందు ఆర్యధర్మ పునరుద్ధరణతోబాటు సన్న్యాసమువీద ప్రీతి మిక్కుటమాయెను రాజయోగులకు గృహనివాసమును గృహస్థధర్మనిర్వహణమును తృప్తిని గలిగింపకుండెను యోగాభ్యాసము ధ్యానధారణలు మొదలగు కఠిన ప్రయత్నములతోడ గూడుకొనియుండెను అత్యల్పమగు మనోవ్యాకులత్వము వలనగాని బాహ్యస్పర్శవలనగాని, ధ్యానధారణలు చలింపుచుండెను కాని గృహమందట్టి విఘ్నములు మిక్కుటముగ గలుగుచుండుననుటయు దాశ్చర్యమును బొందవలసిన పనిలేదు పూర్వజన్మార్జితమగు యోగ విద్యతోడ జన్మించిన వారలు తరుణ వయసుననే సన్న్యాసము స్వీకరింపుచుండిరి అందువలన యువకమండలియందు సన్న్యాసము మీద ప్రేమ మిక్కుటమై భారతవర్షమంతయు సన్న్యాసులతోడ నిండిపోయెను. వెంటనే భరతఖండముయొక్క కళ్యాణ ద్వారము విముక్తమాయెను కాని యా కళ్యాణముతోడ మిళితమైయుండు విపదలుకూడ మిక్కుటమాయెను. అందువలన సన్న్యాసధర్మ ముత్కృష్టధర్మమైనను సర్వజనులు సన్న్యాసము గైకొనగూడదనినిషేధింపవలసి వచ్చెను. అనధికారులు సన్న్యాసమును స్వీకరించి కొలదిదూరముమాత్రము నిర్గమించి తామసికానందమునకు లోబడి ముందు కేగజాలకుండిరి అయినను వారి జీవితయాత్ర ఇహలోకమునందు సుఖముగనే యుండెను. అందువలన జగత్తునకణుమాత్రమైనను మేలు కలుగకుండుటయేగాక వారు యోగ లక్ష్యమున చేరజాలకుండిరి. మనమిప్పుడు విపరీతమగు దేశకాల పరిస్థితులయందు దగుల్కొనియున్నాము కావున రజస్సును (ప్రవృత్తి) జ్ఞానమును (సత్వము) మేల్కొలిపి తమస్సును వశింపజేయవలయును. దేశసేవయందు జగత్సేవయందును జాతియందలి యాధ్యాత్మిక శక్తిని నైతికబలమును పునర్జీవిత మొనర్పవలయును. అధఃపతితమై గాఢాంధకారము దగుల్కొని దిక్కుతెన్నుగావని భారతజాతియందు మహాజ్ఞానులు శక్తిమానులతోడ ప్రకాశించుచుండు ఆర్య జాతిని తిరిగి సృష్టింపవలయును ఈ యుద్దేశ్య సాధనకొరకు భారతవర్షమందు నేడు యోగ పురుషులనేకులు జన్మించియున్నారు కాని వీరు సన్న్యాసమువలన నాకర్షింపబడి స్వధర్మమును త్యజింపలేదు. ఈశ్వర దత్తమగు కర్మను విసర్జింపలేదు. అట్లొనర్చి యుండిన యెడల స్వధర్మ నాశనము వలన జాతి ధ్వంసమై యుండెడిది కులమును రక్షించుకొనుచు ఆర్యజాతి పునస్థాపనము ద్వారమున పూర్వము ఋషుల ఋణమును మనము దీర్చుకొనవలయును. సత్కర్మవలనను ధనసంచయము ద్వారమునను సంఘసంబంధమగుఋణమును దీర్చుకొనవలయును జ్ఞానము ప్రేమదయశక్తి మొదలగు వానిని విజృంభింపజేయుటవలన మానవకోటియొక్క ఋణమును దీర్చుకొనవలయును ఋణవిముక్తియను నీ మహత్కర్మవలన భారతజనని యపూర్వానందమును బొందును అటు పిమ్మట నానప్రస్థమును సన్న్యాసమును గైకొనుట దోషావహముకాదు కాని త్వరపడి గృహస్థాశ్రమమును వీడినచో ధర్మసంకరమగును అధర్మము వృద్ధియగును, పూర్వ జన్మమున ఋణవిముక్తినొందిన బాల సన్న్యాసుల విషయము స్వతంత్రము అనధికారుల సన్న్యాసము మాత్రము నిందనీయము. మన దేశమందలి క్షత్రియులు స్వధర్మమునువీడి సన్న్యాసము గ్రహించి బౌద్ధ ధర్మమును వ్యాపింపజేసిరి. అందువలననే దేశమునకు మహోపకారము గలిగెను మఱియు దేశమునకు మితిలేని కష్టము సంభవించెను ఈ కారణము వలననే భారతవర్షమునుండి బౌద్ధ ధర్మము పారద్రోల బడినది కావున మనమీ యుగమందలి నవీన ధర్మమందట్టి దోషములు గలుగకుండ ప్రయత్నించవలయును

శ్రీ కృష్ణభగవానుడు సన్న్యాసమును నిషేధించుటకు కారణమేమి? సన్న్యాసము వలన కలుగు సద్గుణములను భగవానుడు గ్రహించి యుండియు వైరాగ్యము వలన కృపా పరవశుడగు పార్థుడు పలుమార్లు ప్రశ్నించినను గూడ కర్మయొనర్పవలయునను ఆజ్ఞను మరలించుకొనలేదు. అర్జునుడిట్లు ప్రశ్నించెను. "కర్మకంటెను కామ విరహితమగు యోగముతో గూడినబుద్ధి శ్రేష్ఠమగునెడల గురుజనులవధించుట యనుతకర్మయందు నన్నేల నియుక్తునిగనొనర్చెదవు" అనేకులీప్రశ్నను బాగుగ గ్రహింపజాలక శ్రీకృష్ణుని నికృష్ట ధర్మోపదేష్టగను కుపథ ప్రవర్తకుడనియును నుడువుటకు వెనుదీయకున్నారు అర్జునునకు భగవానుడిట్లు ప్రత్యుత్తరం బొసగెను సన్న్యాసమున కంటెను త్యాగము శ్రేష్ఠము స్వేచ్ఛాచారమున మెలగుట కంటె భగవానుని స్మరించుచు నిష్కామ భావమున స్వధర్మసేవ జేయుచుండుట యుక్తము త్యాగమున కోరికను స్వార్థమును త్యజించుటయని యెఱుంగవలయును త్యాగశిక్షణము కొరకు గీతకందరములనుగాని నిర్జన స్థానములనుగాని యాశ్రయింపవలసిన పనిలేదు కర్మక్షేత్రమందు కర్మద్వారముననే త్యాగశిక్ష లభ్యమగును. యోగవర్ధారోహణమునకు ముఖ్యమార్గము కర్మయని తెలియనగును. ఈ విచిత్ర లీలామయమగు జగత్తు జీవునకానందమును గలిగించుట కేర్పడినది ఈ యానందక్రీడ పూర్తియగుట భగవదుద్దేశ్యము కాదు భగవానుడు స్వీయయానందక్రీడకు జీవుని సఖునిగ నేర్పరచుకొని జగత్తునందలి యానందప్రవాహమును విపుల మొనర్చుచున్నాడు భగవానుడు క్రీడించు మనకొరకెదురు చూచుచును దూరమందున్నాడు మనమంధకారమందున్నాము. భగవానుడేర్పరచిన మార్గము లనేకములు వానియందేదియో యొక మార్గము నవలంబించినయెడల భగవత్సాన్నిధ్యమును బొందగలము భగత్క్రీడయందు విరక్తిని, లోకవిశ్రాంతిని కోరువాని యభిలాషను భగవానుడు పూర్తి యొనర్చును సరియగు మార్గమున నడచుచుండు వానిని భగవానుడిహలోకమందయినను లేక పరలోకమందయినను స్వీయక్రీడ కుపయుక్తునిగ నొనర్చును అర్జునుడు శ్రీకృష్ణునకు ప్రియతను స్నేహితుడు స్వీయ క్రీడకు ముఖ్యసహచరుడు అందువలననే యర్జునుడు గీతయందలిని గూఢ రహస్యమును గ్రహింప గలిగియుండెను ఆ నిగూఢరహస్యము "భగవద్గీత—ధర్మము" అను వ్యాసమందు వ్యక్తపరచుటకు ప్రయత్నించి యుంటిని భగవానుడర్జునునకిట్లుపదేశించియున్నాడు కర్మసన్న్యాసము వలన జగత్తునకు హానికలుగును. త్యాగవిహీన సన్న్యాసము విడంబనము మాత్రమేను సన్న్యాసము వలన కలుగు ఫలము త్యాగము వలనగూడ కలుగును. అజ్ఞానమునుండి విముక్తుడై సర్వ సమత్వమును, శక్తిని ఆనందమును బొందును సర్వజన వరేణ్యులగు వారొనర్చుచుండు కార్యములనాదర్శముగనెంచుకొని మానవులు వాని నాచరింపుచుందురు కావున నీవు కర్మ సన్న్యాస మొనర్చిన యెడల నిన్నాదర్శముగ గైకొని నీమార్గమున నిర్గమించెదరు అందువలన ధర్మము సంకరమైపోవును. అధర్మము వృద్ధియగును కావున అర్జునా! నీవు కర్మఫల స్పృహను బరిత్యజించుకొని సాధారణ మానవధర్మము ననుసరి

ప్రవర్తించును. అదర్శమానవుడవై సమస్తమానవులను స్వకర్మ పథమునందు సేవకులగునటుల ప్రేరేపించుము. అప్పుడునీకు నానాధర్మము ప్రాప్తించును నాకు ప్రియతమ సుహృద్వరుడ వగుదువు. కర్మమార్గమున శ్రేయోమార్గమునందారూఢుడవై అపథమందలి శేషావస్థయగు శేమమును బొందుము. కాని ఇది కర్మ సన్యాసము కాదు. అహంకారమును విసర్జించి బహుళాయాసపూర్వమగు రాజసిక కార్యములను త్యజించుకొని భగవానునితోడ సంయుక్తుడవై గుణాతీతుడవై భగవచ్ఛక్తి వలన నడిపింప బడుచుండు యంత్రమును బోలి కర్మ నొనర్చుము ఈ యవస్థయందు జీవునకు నేను కర్తనుగాను ద్రష్టను, భగవదంశనంభూతుడను. నాస్వభావరచిత మగు దేహమును కర్మ మయ యంత్రమందు భగవచ్ఛక్తి క్రీడింపు చున్నదను జ్ఞాన ముపలబ్ధి యగును. జీవుడు సాక్షియు. భోక్తయునియు, ప్రకృతి కర్తయగు పరమేశ్వరుడు నియామకుడను జ్ఞానము కలిగిన మానవుడు శక్తియొక్క విజృంభణ సమయమున స్వీయకోరికల రూపమగు సహాయ్యమునుగాని కలిగించుటకు బ్రియత్నింపడు. మరియు శక్తికి బుద్ధి రుద్దెకేహమనో బుద్ధులను ఈశ్వర ప్రేరితకర్మయందు ప్రవృత్తముగ నొనర్చును. కురుక్షేత్ర మందలి భీషణ హత్యలు భగవదాజ్ఞలే యైనచో స్వధర్మ నిర్వహణ పథమందట్టివి సంభవించినను వానియందు లిప్తబుద్ధియు కామనము లేని జ్ఞానములభించి జీవునకు పాపస్పర్శ కలుగదు. కానియిది యెల్లరకును సులభ సాధ్యముగ లభించు జ్ఞానము కాదు అందువలన దీనిని సాధారణ ధర్మమని నుడువుటకు వీలులేదు. అట్లయినచో నీపథమందు నిర్గమించు సాధారణ పథికుల కర్తవ్యమేమి? ధర్మమేమి? భగవానుడు యంత్రియనియు నేను యంత్రమునను జ్ఞానము ననుండ వలయును మఱియు భగవానుని స్వధర్మమును నిర్వహించుచుండ వలయును.

శ్లో॥ శ్రేయాన్ స్వధర్మోవిగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్। స్వభావ నియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్॥

స్వధర్మము స్వభావనిర్మితితో గూడిన ధర్మము. కాలగతియొక్క స్వభావము ననుసరించి అభివ్యక్తియు పరిమితియు కలుగుచుండును కాలగతివలన మానవునకు గలుగుచుండు సాధారణ స్వభావ జనితమగు స్వభావనియత కర్మము యుగధర్మము నిరూపింపగ వలయును. జాతిగతి యొక్క కర్మ యందు జాతీయ స్వభావ ముత్పన్నమగుచుండును. ఆస్వభావ నియతకర్మయే వ్యక్తిధర్మము. పలువిధ ధర్మములు సనాతన ధర్మముయొక్క సాధారణ ఐక్యము ద్వారమున పరస్పరము సంయుక్తమై శృంఖలా బద్ధమగుచుండును. సాధారణ మానవుల పథమున నీధర్మమే స్వధర్మము. బ్రహ్మచర్యాశ్రమమందొనర్చు ధర్మానుష్ఠానము వలన జ్ఞానమును శక్తియు అనుష్ఠిత మగును. స్వధర్మానుష్ఠానమువలన వానప్రస్థ సన్యాసముల కధికారము కలుగును ఇదియధర్మముయొక్క సనాతనగతి

(సమదర్శిని)

ఈ ప్రాచీన గ్రంథ మింతవర కెన్నడును నెవ్వరును ప్రకటించలేదు.

వెలువడినది కొలద్రిప్రతులే.

కృష్ణార్జున సంవాదము

లేక

గయోపాఖ్యానము

ప్రాచీనకవియు తిమ్మనసుతులల్లుడును ౪ వందల సంవత్సరముల కిందటి కవియు నగు నాదెండ్ల గోపప్రధానిచే ప్రణీతము

ద్విపద కావ్యము

పుటలు— (౮౦) వెల (౦-౬-౦)

శ్రీ శేషాద్రి రమణ కవులచే పీఠిక వ్రాయబడినది

దొరకుస్థలము—

గోలకొండ బుక్ డిపో
తూర్పుబజారు
దక్షిణ హైద్రాబాదు

మూత్రములు—పశుచికిత్సలు

(యేదెల్ల శ్రీరాములు చౌదరిగారు)

నరమూత్రము

ఇది ఉప్పు, చేదు నరుకు కలిగియుండును దీని పశువులకు సంభవించు కరము, దొమ్మ, చలిదొమ్మ, మిడిదొమ్మ, గురక మున్నగు వ్యాధులకును [illegible] కలుగు పుళ్ళు గాయములకును పశువులకు వాతలు వేసిన గాయములకును కాలిన పుండ్లకు నుపయోగించవచ్చును. దుష్ట వణములను ఈ మూత్రముతో కడిగినయెడల త్వరగా గారపట్టి మానును

గోమూత్రము

ఇది ఉప్పుగా వెగటుగా నుండును జీర్ణము చేయును. ఆకలి బుట్టించును తీవ్ర రోగముల నివారించును పశువులకు కలుగు గర్భకోశ, గర్భపాతము, గొబ్బవము పొందు రోగము మున్నగు వ్యాధుల కుపయోగించవచ్చును గో మూత్రములో బూడిదకలిపి పశువులకు కలుగు చర్మవ్యాధులకు రాచిన బాగుగా పనిచేయును.

గేదె మూత్రము

ఉప్పుగ చిరుచేదుగ వెగటుగ నుండును కొరకేయును, పశువులకు కలుగు చర్మ రోగములకును జీర్ణ సంబంధమగు వ్యాధులకు పనిచేయును చిన్నదూడలకు పాలదొమ్మ తగిలినచో ఈ మూత్రము వాడవచ్చును

గొర్రె మూత్రము

వెగటుగ కారముగ నుండును కొరకేయును దూడలకు సంభవించు పాలగురకయను వ్యాధికి ఈ మూత్రమును కొద్దిగా దూడ ముక్కు రంధ్రములలో పోసిన నెమ్మదించును ఇంకను దూడకు పాలు ఎక్కువై కోటవెంట నురుగు క్రక్కుచుండుదానికి కూడ కొద్దిగా ముక్కు రంధ్రములలో పోయవచ్చును.

అశ్వ మూత్రము

కారముగా వగటుగా చప్పగా నుండును కొరకేయును పశువులకు కలుగు దగ్గు మెుగబంతియను వ్యాధులకు ముక్కు రంధ్రములలో పోసిన నెమ్మదియగును కాళ్లదెక్కలకు సంభవించు పుండ్లకు నిది బాగుగా పనిచేయును

గజ మూత్రము

ఇది వెగటుగనుండి చాల బరువుగా నుండును, పశువులకు కలుగు వాతనొప్పులకు, కాళ్లనొప్పులకు నీ మూత్రములో శ్రేష్ఠమైన కర్పూరతైలము కలిపి రాచిన బాగుగా పనిచేయును ఇకను చదుటగుల్ల, కాళ్లపుండ్లు మున్నగు గాయములకు కూడ పనిచేయును

ఒంటె మూత్రము

కారముగ, చేదుగనుండును. మిగుల వేడిచేయును పశువులకు కలుగు దద్దురు గజ్జి, తిమ్మిరులు, [illegible] మున్నగు వ్యాధులకు బాగుగా పనిచేయును.

గాడిద మూత్రము

కొంచము వెగటుగ నుండును మిగుల వేడిచేయును పశువులకు కలుగు [illegible], ధనుర్వాయువు, [illegible] మున్నగు వ్యాధుల కుపయోగించవచ్చును

మేక మూత్రము

వెగటుగ ఉప్పుగ నుండును. [illegible] కొరకేయును పశువులకు కలుగు [illegible] వ్యాధులకును [illegible] వ్యాధులకును బాగుగా పనిచేయును. ఇంకను [illegible] వ్యాధులకు పనిచేయును

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

హెడ్ ఆఫీసు:—బొంబాయి ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు:—హైద్రాబాదు, సికింద్రాబాదు

కర్రెంటు డిపాజిట్స్.—లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీ రొక్కముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచుకొనవచ్చును. సేవింగు బ్యాంకు డిపాజిట్స్:—

లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలీ రొక్కముల యందును ఉండును. వడ్డీ నూటికి సంవత్సరమునకు 3½ రూప్యములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సం॥నకు నూటికి 4 రూ॥ వడ్డీ ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును

ఫిక్సిడ్ హారు డిపాజిట్స్.—

నిలువ బెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలమునకైనను నుంచునట్టివైనను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాబతులు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును

లోన్సు ఓవర్ డ్రాఫ్ట్స్, క్యాష్ క్రెడిట్లు:

తగిన జమానతు మీద అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును

స్టర్లింగ్ డ్రాఫ్ట్స్ టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్స్. నేరుగా హైద్రాబాదు నుండి యివ్వబడును. బంగారు కడ్డీలు. 10 తులములు లేక 5 తులముల బరువు కలవియు చక్రవర్తిగారి ముద్రలు కలవి అమ్మబడును.

సేఫ్ డిపాజిట్: ముద్రవేసిన పంపిన పైకమును జమానతులును జాగ్రత్తగానుంచుట కొరకు ఒప్పుకొనబడును. వాని మీద వడ్డీ రాబట్టబడును. ప్రతి విధమైన బ్యాంకి కార్యము జరుప బడును.

ఆయుర్వేద ఔషధములు ఖద్దరు వస్త్రములు

మావద్ద హిందూ దేశమునందును, విదేశములందును ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద పా .సీల శాస్త్రీయ ఔషధములు, శుద్ధ ఖద్దరును సరసమైన ధరలకు విక్రయింప బడును

రోగ వివరములు వ్రాసిపంపినచో అనుభవజ్ఞులగు ఆయుర్వేదరత్న డాక్టరు వి॥ గారి సలహా ప్రకారము మందులు పంపుదుము.

వివరములకై జవాబు కార్డు వ్రాయవలయును, ఔషధములకై ఆర్డరిచ్చువారు కొంత సొమ్ము అడ్వాన్సుగా పంపవలయును.

బి. ఎస్. శెట్టి అండుకో

౧౪ మార్కెటు రోడు హైద్రాబాదు (దక్కన్.)

దక్కన్ హెయిరాయిల్ (రిజిస్టరు)

ఇది దేశీయపత్రికలలో ప్రథమ పేరెన్నికగన్న తైలమగుట, దీని లాభములను గమనించి విశ్వాసపాత్రులగు డాక్టరులు, వైద్యులును ఉన్నతోద్యోగులును దేశ విదేశ ప్రముఖులును, సర్టిఫికేట్లు నొసంగియున్నారు బెంగుళూరు ప్రదర్శనమున స్వర్ణపతకము బహుమానముగ నొసగబడినది ఈ నూనెయొక్క జనదితాభివృద్ధి గాంచి ఎందరో దీనిని చేయుటకు ప్రయత్నించిరి. ఇంకను చేయుచున్నారు కనుక మా నూనె కొనునప్పుడు నకిలీ నూనెలనుండి జాగ్రత్త పడుటకు ,,దక్కన్ హెయిరాయిల్" పేరును, ఇరువురు స్త్రీలు గీతల వస్త్రములతో కూర్చుండియున్న పటముగల ట్రేడ్ మార్కును, పరిశీలింపవలయును. జాలుగుడొస్సుల సీసా ప్రతిచోట ఖర్చులుగాక ౧౪ అణాలకు లభించును

మేనేజరు దక్కన్ హెయిరాయిల్ కంపెనీ

పురానాహవేలీ వెనుక హైదరాబాదు.

మా వద్ద హార్మోనియములు క్యామరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర వస్తువులు, ఫోటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

బి. జి. చిమల్గీకర్ గౌలీగూడెం పుత్లిబావి హైద్రాబాదు

దాసబోధ

చిత్రపటాలంకృతము 831 పుటలు

శ్రీ శివాజి చక్రవర్తికొరకు ప్రత్యేకించి మహర్షి శ్రీసమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తెలుగు వచనము. శ్రీ శివాజి నిత్యము పఠించిన పవిత్ర గ్రంథము. ఇందు రాజనీతి, వేదాంతము, లోకజ్ఞానము, పరమాత్మను దర్శించు రీతి, మోక్షము, మున్నగు సర్వాంశములు గలవు. రానడే, గాంధి, తిలకు మున్నగు మహాత్ములు ప్రశంసించిన గ్రంథరాజము. మానవ జీవితమునకీ గ్రంథరాజము సర్వవిధముల మార్గదర్శకము గాగలదు. ఇందులేని అంశములేదు. కాకతీయ గ్రంథమాలలో ఇది నాలుగవ కుసుమము. వెల పోస్టేజికాకల్లు రు 4—8—0 లు మాత్రమే. కొలది ప్రతులే కలవు. వలయువారు. కాకతీయ గ్రంథమాల, వరంగల్. అని వ్రాయవలెను.

క్రియ యొక్క శక్తి

ఉచితము

పరీక్షార్థము

సర్వజీవన.

చిత్రశక్తిగల దీనిని ధరించుకొనిన గ్రహాశనములు, బ్రహ్మరాక్షసులను పారద్రోలుట యందును, పుత్రులు లేనివారికి సంతాన ప్రాప్తి కలిగించుట యందును, అసాధ్య అనివార్యమయిన మహారోగములు నివారించుట యందును, మృత్యు పాశమునుండి సంరక్షించుట యందును దుర్మదగర్వాంధ శత్రువును పోగొట్టుట యందును, దుర్జనులను సజ్జనులుగ మార్చుట యందును, ప్రభుదర్శనమునకై తీవ్ర ఆవేదనపడు చున్నవారికి వారు వాంఛించినట్లు దర్శనమిచ్చుట యందును, దుర్భరదారిద్ర్య ముఖము పారద్రోలి సిరి సుఖసంపద కలుగజేయుట యందును మహాఋణ బాధలనుండి సంరక్షించుట యందును, కోరిన కోరికలు సఫలము చేయుటయందును అద్వితీయముగ పనిచేయు చుండును. మరియు గొప్పవారివలె కార్యసిద్ధి, ధనలాభము, వ్యాపారవృద్ధి, న్యాయస్థానములలోను పరీక్షలలో జయము ఉద్యోగము చేకూరుట అద్భుతము పొందదగినవి కలుగును చేకూరును సోకవు కష్టములను గండములను తొలగించును ఆరోగ్యము బలము తెలివి అందము నిచ్చును, అనేకమంది మెప్పు పొందినది ప్రమదణ ప్యాకింగు అంచుకూలి ఖర్చులకై రూ 14 పంపిన ఉచితముగా పంపబడును వి. పి. గా రు 4 8 0 అగును.

ప్రొఫెసర్. పి. వి. యెస్. నాయుడు,
పెదగొట్టిపాడు గ్రామం, ప్రత్తిపాడుపోస్టు
వయా గుంటూరు (గుంటూరుజిల్లా,
Prof P.V S NAIDU,
Peddagottipadu, Village,
Prathipadu, P O, (Via) Guntur,
Guntur Dt,

మీకు సౌఖ్యము కావలెనా

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషముగ నుండవలెనని కోరు కొను చుండును నిజముగా సౌఖ్యమును పొందవలెనంటే మరము ఆరోగ్యముగా నుండవలెను అట్టి ఆరోగ్యమునకై

ఆతంక నిగ్రహ మాత్రలు

వాడుము వేనవేలు ప్రజలుమావ సౌఖ్యము ననుభవించు చున్నారు. ఒక సారి వాడి మానివగాని మీకు బోధపడదు. 32 మాత్రలుగల డబ్బి ౧ రూ ౧—౦—౦ వివరములకు ఉచితముగా పంపబడు మా పుస్తకమును చూడుడు

వలయువారు —

ఆతంక నిగ్రహ ఫార్మసీ
౨౩ బ్రాడ్వే మద్రాసు,
ఏజంటు:—N. పద్మరాజు.
మొజంజాహీ మార్కెటు

ఆంధ్ర బుక్కు డిపో

ఆంధ్రదినపత్రిక సంవత్సరము చందా	రూ ౨౧ ౦ ౦
,, అర్ధ సం॥ చందా ౧౧ ౦ ౦ నెలచందా	రూ ౨ ౯ ౦
ఆంధ్రవారపత్రిక సంవత్సరము చందా	రూ ౪ ౧౨ ౦
భారతి సచిత్రమాస పత్రిక సం॥ చందా	౩ ౨ ౦
హిందూలా (ధర్మశాస్త్రము)	రూ ౩ ౮ ౦
తిరుగుడు పెండ్లి నవల	రూ ౧ ౮ ౦
ఆత్మకథ మహాత్మాగాంధిగారి జీవితము	౧ ౦ ౦
ఆంధ్ర భగవద్గీత ఆ సోమవాసరావుగారి కృతము	౧ ౩ ౦

మావద్ద సమస్త గ్రంథములు దొరుకును పుస్తకములను వి. పి. గా తెప్పించుకొనువారు సగము సొమ్ము ముందుగ మనియార్డరుద్వార పంపించవలయును పుస్తకముల కొరకు వ్రాయువారు జవాబు కార్డు వ్రాయనిచో జవాబు వ్రాయబడదు,

నా. గౌరీశంకరవర్మ అండుకో
౫౨౨౯ రెసిడెన్సీ, పెద్దగడియారము చౌరస్త దగ్గర
హైదరాబాదు (దక్కన్)

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాద.

1 జి॰ ఆర్ మూర్తి కబ్బాక్ స్టాంపు మేకరు గౌలిగూడ

2 నా॰ గౌరీశంకరవర్మ రెసిడెన్సిబజారు

౩ కాళిదాసు బి పురోహిత్ ,,

4 సి॰ యల్॰ మొహంతో చార్మినార్ దగ్గర మసీదు ఎదుట } చార్మినారు

కె ధర్మశాస్త్ర్యాచార్యులుగారు భువనగిరి నల్లగొండ

గోలకొండపత్రిక

రూపు బజారు హైదరాబాదు దక్కన్

సంవత్సరము చం-

	రు ౭-౦-౦
అర్ధ ,,	౩-౧-౨-౦
ఈ పత్రిక	౦-౧-౪

Printed and Published by G Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad Dn Editor K Balakrishna Reddy